విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 24 డిసెంబర్ 2025

# మహిళలు వ్యాపార వేత్తలుగా రాణించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి, డిసెంబర్ 23 (అనంత ప్రభ)

మహిళల విన్నూత్న కార్యక్రమాలతో.. వ్యాపార వేత్తలుగా రాణించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మహిళా సంఘ సభ్యులకు సూచించారు.

మంగళవారం పుట్టపర్తి నందలి సాయి ఆరామంలో శ్రీ సత్యసాయి జిల్లా సమాఖ్య 4 వ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళా సంఘ సభ్యుల స్ఫూర్తిని కొనియాడారు. మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరింతగా ఏర్పాటు చేయాలని, ఉమ్మడి కొనుగోళ్లు, ఉమ్మడి అమ్మకాలు, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ద్వారా వ్యాపార వృద్ధి సాధించాలని సూచించారు. జీవనోపాధి రంగంలో బయోచార్, సూర్య ఘర్ (సోలార్ ఎనర్జీ), బయో వెస్ట్ నిర్వహణ, వక్క చెట్లతో ప్లేట్లు తదితర వస్తువుల తయారీ, జూట్ ఉత్పత్తులు వంటి విన్నూత్న కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకొని సమాజంలో చెడుపై మంచి కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య మాట్లాడుతూ... విన్నూత్న కార్యక్రమాల ద్వారా మహిళల జీవన ప్రమాణాల పెంపుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోషణ వనిత, వాణిజ్య వనిత, అక్షర వనిత వంటి కార్యక్రమాలను జిల్లా సమాఖ్య అనుమతితో ఈ సంవత్సరం ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత మాట్లాడుతూ... చెత్తలో సంపద సృష్టి, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల విజయానికి మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు తమ విజయ గాథలను సభ ముందు వినిపించారు. లక్ష్మీనరసమ్మ (ఆమడగూరు), నల్లచెరువు అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సరోజమ్మ (తనకల్లు), అశ్వని (చిలమత్తూరు) తమ జీవనోపాధి కార్యక్రమాల అనుభవాలను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. పెనుకొండ ఎంపీడీవో నరేష్ బయోచార్, సూర్య ఘర్ కార్యక్రమాల్లో మహిళా సంఘాలు ఎలా లబ్ది పొందవచ్చో వివరించారు.

అంతకు ముందు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంబించి, వెలుగు ప్రార్థనా గీతంతో సమావేశం



ప్రారంబించారు. ఇందులో మొదటగా 3వ వార్షిక మహాసభలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష చేసి కారణాలు విశ్లేశించారు. తరువాత 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాదించిన ప్రగతిని కార్యదర్శి రాములమ్మ చదివి వినిపించారు. ఇందులో సంస్థాగతపరమైన అంశాలు, జీవనోపాదుల ప్రగతి, ఎంటర్ప్రేనుఏర్ ప్రగతి, బ్యాంకు రుణాలలో సాదించిన ప్రగతి, స్త్రీనిధి రుణాలు. ఉన్నతి రుణాలలో సాదించిన ప్రగతి, జెండర్ కార్యక్రమాలపై ప్రగతిపై నివేదికను సభ నందు ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందుకు సభ్యులందరూ ఆమోదం తెలిపారు.

తదుపరి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన జిల్లా సమాఖ్య ఆడిట్ రిపోర్ట్, జమలు ఖర్చులు, ఆదాయ వ్యయాలు, ఆస్తి, పట్టికలను సభ ముందు వుంచారు. అలాగే ఆడిటర్ గమనించిన అంశాలపై చర్చించారు. ఇందులో ప్రధానంగా 2024-25 సం.రంలో జిల్లా సమాఖ్య సభ్యులందరూ ఆడిట్ పై చర్చించి ఆమోదించారు. అలాగే 2025-26 మార్చి వరకు చేపట్టవలసిన కార్యక్రమాలను సబ్జెక్టు వారీగా సభ ముందించి ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో 32 మండలాల నుండి మండల సమాఖ్య పదాదికారులు, డీపీయమ్ లు సత్యనారాయణ, రామమోహన్, అరుణ, స్త్రీనిధి ఏజియమ్ హనుమేష్, ఏపీయమ్ లు, సీసీలు, యల్సీలు, రెసోర్సు పర్సన్స్ పాల్గొన్నారు

## బాలల సంరక్షణ గృహాల్లో పిల్లల భద్రతే ప్రథమ ప్రాధాన్యం!..



పుట్టపర్తి, డిసెంబర్ 23 (అనంత ప్రభ)

జిల్లాలోని బాలల సంరక్షణ గృహాల్లో నివసిస్తున్న పిల్లల భద్రత, సంరక్షణ, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన, జువనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్%-%2015 ప్రకారం రిజిస్ట్రేషన్ పొందిన బాలల వసతి గృహాల తనిఖీ నిరిత్తం ఏర్పాటు చేసిన జిల్లా బాలల సంరక్షణ గృహాల తనిఖీ బృందం సమావేశం నిర్వహించారు.

ఈ తనిఖీ బృందంలో జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తూ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్, జువనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యుడు, మెడికల్ విభాగం నుంచి మెడికల్ ఆఫీసర్, మెంటల్ హెల్త్ ఎక్స్పర్ట్ సభ్యులుగా ఉండగా, జిల్లా బాలల సంరక్షణ అధికారి మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

ఈ సమావేశంలో జిల్లాలోని తొమ్మిది బాలల వసతి గృహాల్లో పిల్లల ప్రస్తుత పరిస్థితులపై బృంద సభ్యుల ద్వారా జేసి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి తనిఖీ బృందం వసతి గృహాలను సందర్శించే సమయంలో పిల్లల రక్షణ వ్యవస్థలు, సిబ్బంది విద్యార్హతలు, పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, విద్యా సదుపా-యాలు, ఇండివిజువల్ కేర్ ప్లాన్స్ (%×జూ%) అమలు, రికార్డుల నిర్వహణ, బాలికల భద్రతకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం వివరమైన నివేదికలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించవలసిందిగా జేసి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరి, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ గీతాబాయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జువనైల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముని చంద్రిక, మెంటల్ హెల్త్ ఎక్స్పర్ట్ చంద్రమౌళి, సీఐఎఫ్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళీధర్, నాగలక్ష్మి, ఆనంద్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో సత్యసాయి జిల్లా విద్యార్థుల ప్రతిభ

పుట్టపర్తి, డిసెంబర్ 23 (అనంత ప్రభ)

ఈ నెల 18, 19, 20 తేదీలలో విజయవాడలోని ప్రతిష్ఠాత్మక కె.ఎల్. విశ్వవిద్యాలయం నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి యువ జనోత్సవాలలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించగా, ఈ పోటీల్లో శ్రీ సత్య సాయి జిల్లా విద్యార్థులు విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ యువ జనోత్సవాల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా నుంచి కె.ఎస్. ఎన్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, సంప్రదాయ బుడబుక్కల జానపద నృత్య ప్రదర్శనతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. జానపదకళల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా చేసిన ఈ ప్రదర్శనకు రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి లభించడం గర్వకారణంగా నిలిచిందని కె.యస్.యన్. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మహమ్మద్ షఫీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ రోజు కళాశాలలో విధ్యార్థులు మరియు యువజనసర్వీసుల శాఖ వారి ముందు గుర్తుగా ప్రదర్శన ఇచ్చి రాబోయే రోజులలో ఇంకా కళలను గౌరవిస్తూ ఇలాంటి ప్రదర్శనలను నిర్వహించి అవార్డులు గెలిపొంది జిల్లాకు మరియు కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎస్ ఆర్



ఎడ్యుకేషనల్ సంస్థ ప్రెసిడెంట్ సుంకర రమేశ్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ బిసాటి జీవన్ కుమార్, జయమారుతి మరియు యువజన సర్వీసుల శాఖ సిబ్బంది విద్యార్థులను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధిం చాలని ఆకాంక్షిం చారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని కొనియాడుతూ శ్రీ " సత్య సాయి జిల్లా విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తూ, జిల్లా గర్వాన్ని మరింత పెంచిందని తెలిపారు

## తాడిపత్రి పట్టణంలో హెల్మెట్ ధరింపుపై బైక్ అవగాహన ర్యాలీ





తాడిపత్రి, డిసెంబర్ 23 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... తాడిపత్రి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో బైక్ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని, తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్ వద్ద ర్యాలీని ప్రారంభించారు.

ఈ ర్యాలీ తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్ నుండి ప్రారంభమై అశోక్ పిల్లర్, ఆంజనేయ స్వామి విగ్రహం కూడలి, మెయిన్ రోడ్డు, గాంధీకట్ట మీదుగా కొనసాగి తిరిగి అర్బన్ పోలీసు స్టేషన్‌కు చేరుకుంది.

ఈ సందర్భంగా ఏఎస్పీ గారు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సి.ఐలు ఆరోహణరావు, శివగంగాధర్ రెడ్డి, ఎస్సైలు గౌస్ బాషా, ధరణిబాబు, పట్టణంలోని వివిధ ద్విచక్ర వాహన షోరూంల నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

పెద్ద కౌకుంట్ల, డిసెంబర్ 23 (అనంత ప్రభ )

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి సహకారంతో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఈ రోజు (డిసెంబర్ 23) 81 మంది లబ్ధిదారులకు 37,95,220/-

(ముప్పై ఏడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ఇరవై రూపాయలు) విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వ సహాయంతో పాటు, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవాలనే ఉద్దేశంతో పయ్యావుల శ్రీనివాసులు నిరంతరం సేవలందిస్తున్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు భరోసాగా ఆర్థిక సహాయం అందిస్తూ%ౌ



% "కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉంటే, మొత్తం కుటుంబం కష్టాల్లో పడుతుంది. మీ కష్టకాలంలో తోడుగా మేము ఉంటాం" అని పయ్యావుల శ్రీనివాసులు గారు అన్నారు.

మొత్తం వివరాలు

మొత్తం లబ్ధిదారులు: 81 మంది

మొత్తం పంపిణీ చేసిన ఆర్థిక సహాయం: 37,95,220/-

లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసులు అందిస్తున్న సేవలను అభినందించారు

## నాలుగు గ్రామాలు కలసికట్టుగా రాచేపల్లి గ్రామ పంచాయతీగా కొనసాగాలి

శింగనమల, డిసెంబర్ 23 (అనంత ప్రభ )

పంచాయితీ ప్రజలు మరియు రాచేపల్లి గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఏకపక్షంగా తెలియజేయునది ఏమనగా!..

ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో రాచేపల్లి, ఇరువెందుల, ఆనందరావుపేట, అలంకరాయునిపేట అను నాలుగు గ్రామములు కలసి దాచేపల్లి గ్రామ పంచాయతీగా కొన్ని సంవత్సరాల కిందట ఏర్పడినవి. ప్రస్తుతానికి కూడా "రాచేపల్లి గ్రామ పంచాయతీ" గానే కొనసాగుతున్నాయి. అయితే అలంకరాయుని పేట, ఇరువేందుల, చీలేపల్లి గ్రామాలను కలిపి అలంకరాయుని పేట గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయవలెనని ఎం పి డి ఓ , ఇఓ మరియు రాచేపల్లి పంచాయతీ సెక్రటరీ అధికారులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాచేపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు, మరియు రాచేపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అయిన మేము సదరు తీర్మానంతో ససిమీరా ఏకీభవించడం లేదు. యధావిదిగా నాలుగు గ్రామాలు కలసికట్టుగా రాచేపల్లి గ్రామ పంచాయతీగా



కొనసాగాలని ఏకపక్షంగా ప్రతిపాదిస్తున్నాము.

అంతే కాకుండా ఇరువెందుల గ్రామ ప్రజలు మరియు వార్డు సభ్యులకు కూడా రాచేపల్లి గ్రామ పంచాయతీ నుండి విభజనను కోరుకోవడం లేదు. సదరు విషయములను క్షుణ్ణంగా పరిశీలించి, మా గ్రామాల పంచాయత్ విభజన కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మా విన్నపము. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది డిప్యూటీ ఎంపీడీవో గ్రామ సచివాలయం సిబ్బంది